RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 53 | పేజీలు : 4 | మంగళవారం 25 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## అమెరికాలో అత్యంత లోతైన ల్యాబ్.. ఒకప్పటి బంగారు గనిలో అద్భుతం

- ఒకప్పుడు అతిపెద్ద బంగారు గనిగా హోమ్‌స్టేక్ మైన్
- ఇప్పుడు పరిశోధన కేంద్రంగా మారిన గని
- ప్రయోగాలను కాపాడేందుకు 1.5 కిలోమీటర్ల లోతున ల్యాబ్
- డార్క్ మ్యాటర్, న్యూట్రినోలపై కీలక ప్రయోగాలు





## ఏపీ లోకాయుక్తగా జస్టిస్ మల్లిఖార్జునరావు

# ప్రమాణ స్వీకారం.

- హాజరైన సీఎం చంద్రబాబు
- ఆంధ్రప్రదేశ్ నూతన లోకాయుక్తగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ మల్లిఖార్జునరావు
- విజయవాడలో ఆయనతో ప్రమాణం చేయించిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు

పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరు

ఆంధ్రప్రదేశ్ నూతన లోకాయుక్తగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని లోక్‌భవన్‌లో మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై, నూతన లోకాయుక్తగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ మల్లిఖార్జునరావుకు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారం ముగిసిన అనంతరం జస్టిస్ మల్లిఖార్జునరావు, ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్ కాసేపు ముచ్చటించారు. పరిపాలనలో పారదర్శకత, అవినీతి నిర్మూలనకు లోకాయుక్త వ్యవస్థ ప్రాధాన్యాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. అనంతరం లోక్‌భవన్‌లో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో గవర్నర్, ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు, న్యాయశాఖకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. జస్టిస్ మల్లిఖార్జునరావు నియామకంతో రాష్ట్రంలో పరిపాలన మరింత జవాబుదారీగా మారుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.





## ప్రభుత్వం తప్పు చేస్తే..

# ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?

- 22ఏ బాధితుల సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- లక్షలాది మందికి కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపాటు
- పొంగులేటి అత్యాశ ఆయన దుఃఖానికి కారణమవుతుందని వ్యాఖ్య



హైదరాబాద్

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన 22ఏ (22ఏ) బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానందతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తప్పు చేసింది ప్రభుత్వమైతే, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు. వందలాది కాలనీల అధ్యక్షులు, వేలాది మంది బాధితులు తమ భూములను నిషేధిత 22ఏ జాబితాలో పెట్టారంటూ ఆవేదనతో ఇక్కడికి వచ్చారని హరీశ్ రావు పేర్కొన్నారు. "భూములను 22ఏలో పెట్టడం - మిగతా3లో



## 'అర్హత లేని వ్యక్తులను కలవాలనుకున్నారు'.. రేవంత్ అమెరికా టూర్‌పై కిషన్‌రెడ్డి ఫైర్

- రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితమన్న కిషన్‌రెడ్డి
- అమెరికా టూర్‌కు అనుమతి రాలేదని వెల్లడి
- అర్హత లేని వ్యక్తులతో భేటీ అవ్వాలనుకున్నారని వ్యాఖ్య
- మద్దూనీపై కిషన్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు
- సీఎం హోదాకు తగిన వారినే కలవాలని సూచన

## కాంగ్రెస్‌లో కొండా సురేఖ వివాదం..

## క్రమశిక్షణా కమిటీ కీలక వ్యాఖ్యలు!

- కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు సిఫార్సు
- టీపీసీసీ చీఫ్‌కు క్రమశిక్షణా కమిటీ నివేదిక
- వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమన్న మల్లు రవి
- కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని ప్రతిపాదించినట్లు సమాచారం
- చిన్నారెడ్డిని ప్లానింగ్ కమిషన్ నుంచి తొలగించాలని సూచించినట్లు సమాచారం



## మూసీ ఫేజ్-2కు త్వరగా

# టెండర్లు పిలవాలి

- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష
- మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలి
- కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలి
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలి



హైదరాబాద్:

మూసీ ప్రాజెక్టు ఫేజ్-2కు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని, కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలన్నారు. ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని ఆదేశించారు. టీడీఆర్‌పై ప్రతివారం సమీక్ష జరగాలన్నారు. మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానం ఉండాలని సీఎం సూచించారు.

## గచ్చిబౌలిలో ఆగని కూల్చివేతలు..

## భారీగా నిర్మాణాల కూల్చివేత

- అంజయ్య నగర్‌లో కొనసాగుతున్న కూల్చివేతలు
- అక్రమ నిర్మాణాలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైడ్రా సంయుక్త చర్యలు
- ఇప్పటికే రెండు భవనాలు నేలమట్టం
- మరో ఆరంతస్తుల భవనం కూల్చివేత పనులు ప్రారంభం

HYDRAA

సోమవారం 24 ఆగస్టు 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# కాటేసిన పేదరికం.....

# ఉరి తాళ్ళకు 5 మంది బలి..!!

శ్రీశైలంలో సామూహిక ఉరి తాళ్ళకు బలహీన బత్తలపల్లి వాసులు.

వడ్డెర అన్నదాన సత్రంలో... పల్లపు సుధాకర్, మల్లేశ్వరి, శ్రీదేవి, ఆదిలక్ష్మి, మనీలు ఉరి వేసుకుని ఆత్మహత్య.

ఆటోలో 28న శ్రీశైలం వెళ్లారు, రూమ్ నెంబర్ 11 లో దిగారు.

ఆర్థిక ఇబ్బందులే కారణంగా తెలుస్తోంది... శ్రీశైలం డిఎస్పి రామాంజి నాయక్.



**ధర్మవరం ఆగస్టు 25 సీమ వార్త సాయంత్రం.** శ్రీశైలం వడ్డెర అన్నదాన సత్రంలో ఐదుగురు ఉరి వేసుకుని మృతి.శ్రీశైల క్షేత్రంలో వడ్డెర ప్రైవేట్ అన్నదాన సత్రంలో ఒకే కుటుంబ సభ్యులు ఐదు మంది ఊరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన మంగళవారం నాడు వెలుగు చూసింది. మృతులు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన కుటుంబం. గతనెల 28న ఓ ఆటోలో వచ్చి వడ్డెర సత్రంలో రూమ్ 11ను తీసుకోవడం జరిగింది. అప్పటినుండి ప్రతిరోజు సత్రంలో భోజనానికి రావడం బయట తిరగడం ఆలయానికి వెళ్లి రావడం చేయడం జరిగింది.అయితే గత మూడు రోజులుగా రూమ్ నుండి ఎవరు బయటకు రాకపోవడం పైగా దుర్వాసన రావడంతో సత్రం నిర్వాహకులు కిటికీలోనుంచి చూడగా ఉరివేసుకున్న దృశ్యాలు చూసి కంగుతిన్నారు. వెంటనే సత్రం నిర్వాహకులు శ్రీశైలం పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది.సమాచారం అందుకున్న ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని తలుపులు తెరచి చూడగా బాత్రూమ్ లో ముగ్గురు మహిళలు,మెయిన్ రూమ్ లో ఫ్యాన్ కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతి చెందిన మృతుల వివరాలు ఇలా ఉన్నాయి సుధాకర్(36),గోగుల ఆదిలక్ష్మి(50),మల్లేశ్వరి (45),శ్రీదేవి (33), మణికంఠ(15)గా గుర్తించడం జరిగింది. ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణంగా పోలీసులు భావిస్తున్నారు. ముగ్గురు అక్కలలో ఇద్దరు అక్కలకు పెళ్లిళ్లు అయిన భర్తలు వదిలేయడం, ఒక అక్కకు పెళ్లి చేయకపోవడం తీవ్ర అప్పులు కావడంతో ఓ అక్క కొడుకుతో సహా మొత్తం 5 మంది శ్రీశైలం వచ్చి ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసుల ద్వారా సమాచారం తెలుస్తుంది. విషయం తెలుసుకున్న శ్రీశైల దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు,ఈవో ఎం. శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకున్న సత్రంలోని రూమును పరిశీలించారు. మృతుల వివరాలను డీఎస్పీ రామాంజి నాయక్ తో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఈవో,చైర్మన్ సంయుక్తంగా మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రంలో ఒకే కుటుంబం ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు.వడ్డేరా సత్రం నిర్వాహకులు కూడా 48 గంటలకు మించి రూమ్ ఇవ్వకూడదని రూల్స్ ఉన్న ఎలా ఇచ్చారని ఈవో,చైర్మన్ మండిపడ్డారు. సత్రం నిర్వాహకులకు కూడా దేవస్థానం నిబంధనల ప్రకారం నోటీసు ఇస్తామని క్షేత్రంలోని మిగతా సత్రాల వారు కూడా రూల్స్ తప్పనిసరిగా పాటించాలని కోరుతున్నామని ఈవో,చైర్మన్ అన్నారు. అనంతరం డీఎస్పీ రామంజి నాయక్ మాట్లాడుతూ ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరుపుతామని తెలిపారు. మృతి చెందినవారికి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను వారి బంధువులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. మృతి చెందడానికి గల కారణాలను కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడి పరుస్తామని డిఎస్పి తెలిపారు.

# 'స్థానికం'లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు ఖాయం..!!

రాష్ట్ర బీసీ సంక్షేమం శాఖ మంత్రి సవిత

న్యాయ పోరాటానికి కూటమి ప్రభుత్వం సిద్ధం

బీసీ రిజర్వేషన్ల అమలుతో జగన్ లో గుబులు

బీసీల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

5 ఏళ్ల పాలనలో బీసీలను అణగదొక్కారు

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కుదింపుతో 16,800 పదవులకు బీసీలు దూరం

జగన్ ధన దాహానికి బీసీలు బలి...ఆనాడు బీసీల సంక్షేమం ఎందుకు రాలేదు..?

స్థానిక ఎన్నికల కోసమే జగన్ మొసలి కన్నీరు.

వెనుకబడిన కులాలను అక్కున చేర్చుకున్న సీఎం చంద్రబాబు

సామాజిక, రాజకీయ గుర్తింపునకు ప్రాధాన్యం : మంత్రి సవిత

రొద్దం మండలం కొగిరలో ఇంటింటికీ తెలుగుదేశం

రోడ్డు ప్రమాదంలో మృతిచెందని టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ. 5లక్షల చెక్ అందజేత












**రొద్దం ఆగస్టు 25 సీమ వార్త సాయంత్రం.**

'బీసీల గురించి మాట్లాడే అర్హత మీకు లేదు... మీ అయిదేళ్ల పాలనలో బీసీలను అణగదొక్కారు. ఇదేంటని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి జైల్లో బంధించారు... బీసీ బిడ్డను పెట్రోల్ పోసి తగులబెట్టారు... అక్రమ సంపాదనకు, అవినీతికి బీసీలను పావులుగా చేసుకున్నారు... చివరికి బీసీ బిడ్డలు చదువుకోవడం ఇష్టం లేక అయిదేళ్లలో బీసీ హాస్టళ్లను, గురుకులాలను గాలి కొదిలేశారు... ఆనాడు బీసీల సంక్షేమం ఎందుకు గుర్తుకు రాలేదా..?'అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ప్రశ్నించారు. బీసీలను రాజకీయంగా జగన్ దెబ్బతీస్తే... వెనుబడిన వర్గాలను సీఎం చంద్రబాబునాయుడు అక్కున చేర్చుకున్నారన్నారు. బీసీలకు ఒకవైపు సంక్షేమ పథకాలు అమలుచేస్తూనే, రాజకీయంగా వారి ఉన్నతికి పదవులు కేటాయిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని, ఇందుకోసం న్యాయ పోరాటం చేస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు. రొద్దం మండలం - మిగతా3లో

# దుర్గంకు ఎనర్జి "సుజ్లాన్"!

.....రాయదుర్గం నియోజకవర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన

.....రూ.10వేల కోట్ల పెట్టుబడి, 1,325 మెగావాట్ల సామర్థ్యం

.....4వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్న సుజ్లాన్ సంస్థ

....సుజ్లాన్ ఎస్ 144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను ప్రారంభించిన....విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.

.... పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, అలిమినేని సురేంద్రబాబు,











**రాయదుర్గం: ఆగస్టు 25 సీమ వార్త సాయంత్రం.**

పవన విద్యుత్ రంగంలో ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయి. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర గ్రామం వద్ద సుజ్లాన్ 1,325 మెగావాట్ల విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆయా పవన విద్యుత్ ప్రాజెక్టులు రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో నెలకొల్పనున్నారు. ఇందులో భాగంగా సుజ్లాన్ ఎ144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను మంత్రి ప్రారంభించారు. రూ.10వేల కోట్ల పెట్టుబడితో సుజ్లాన్ సంస్థ ఏర్పాటుచేయనున్న పవన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముందుగా కణేకల్లు మండలం హులికెరకు చేరుకున్న మంత్రి లోకేష్ కు సుజ్లాన్ కంపెనీ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. - మిగతా3లో

# నీటిని పంచుకుందాం... రైతును ఆదుకుందాం.

......నల్లమడ మండలంలో 'కమ్యూనిటీ వాటర్ షేరింగ్' కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్
....బోర్ వెల్స్ ఉన్న నలుగురు రైతులు,నీటి వసతి లేని 10 మంది రైతులకు పైప్‌లైన్ ద్వారా ఉచితంగా సాగునీరు అందించడం అభినందనీయం
......భూగర్భ జలాలు అడుగంటిపోతున్నందున వరి సాగు వదిలండి
....., నీటి పొదుపునిచ్చే ఆరుతడి పంటలనే సాగు చేయాలని కలెక్టర్ సూచన
....ప్రత్యామ్నాయ పంటల సాగుకు వ్యవసాయ శాఖ ద్వారా ఉలువలు అందజేత
.....వేసిన ప్రతి పంటనూ తప్పనిసరిగా 'ఈ-క్రాప్'లో నమోదు చేయాలని ఆదేశం.
....వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు రైతులందరూ తమ పొలాల్లో కచ్చితంగా ఫార్మ్ పాండ్స్ (నీటి కుంటలు) తవ్వుకోవాలని పిలుపు
.....వినూత్నంగా నీటి పంపిణీ నమూనాను అమలు చేస్తున్న రెడ్స్ సంస్థ
..... ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్‌లి





**నల్లమడ,ఆగస్టు,25: సీమ వార్త సాయంత్రం.** భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటిపోతున్న ప్రస్తుత తరుణంలో రైతులు పక్కా ప్రణాళికతో నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం నల్లమడ మండలం గోపేపల్లి గ్రామంలో 'రెడ్స్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "కమ్యూనిటీ వాటర్ షేరింగ్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గోపేపల్లికి చెందిన బోర్ వెల్స్ కలిగిన నలుగురు రైతులు --- వేమన్న, భాస్కర్, రామకృష్ణ, నరసప్ప --- నీటి వసతి లేని మరో 10 మంది పేద రైతులకు పైప్‌లైన్ వ్యవస్థ ద్వారా సాగునీటిని అందించేందుకు ముందుకు రావడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో రైతులు అవగాహన రాహిత్యంతో ఇష్టం వచ్చినట్లు బోర్లు వేసి, నీళ్లు పడక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో బోర్ ఉన్న రైతులు సాగునీటి వసతి లేని తోటి రైతులతో నీటిని పంచుకోవడం శుభపరిణామమని, ఈ మోడల్‌ను జిల్లాలోని ఇతర గ్రామాల రైతులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.బోర్లలో అందుబాటులో ఉన్న



నీటితో ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగు చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగయ్యే ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని, దీనికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా పంటలు సాగు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ ద్వారా ఉలువలు వంటి ప్రత్యామ్నాయ పంట విత్తనాలను సిద్ధం చేశామని తెలిపారు. రైతులు తమ పొలాల్లో వేసిన ప్రతి పంటను తప్పకుండా 'ఈ-క్రాప్' లో నమోదు చేయించుకోవాలని స్పష్టం చేశారు.పడే ప్రతి వర్షపు చుక్కనూ వడిసిపట్టేలా రైతులు తమ భూముల్లో వీలును బట్టి కచ్చితంగా నీటి కుంటలు (ఫార్మ్ పాండ్స్) తవ్వుకోవాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పాల్గొన్న లబ్ధిదారులైన రైతులు కమ్యూనిటీ వాటర్ షేరింగ్ ద్వారా తమకు కలిగిన ప్రయోజనాలను, అనుభవాలను కలెక్టర్‌తో పంచుకున్నారు. కాగా, ఈ వినూత్న కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేస్తున్న 'రెడ్స్' సంస్థ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎఒ కృష్ణయ్య,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నవీన్,నల్లమడ తహసీల్దార్ మనోజ్,ఎంపిడిఓ అంజనప్ప,రెడ్స్ సంస్థ అధ్యక్షురాలు భానుజ, మండల వ్యవసాయ అధికారి , రెడ్స్ సంస్థ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రాయలసీమ రైతుకు నీరే వరం

సారవంతమైన భూములను కాపాడుకోవాల్సిన సమయం
...ప్రత్యేక కథనం



**కళ్యాణదుర్గం ఆగస్టు 25 సీమ వార్త:** రాయలసీమ అంటే కరువు ప్రాంతమనే ముద్ర ఇప్పటికీ కొనసాగుతున్నప్పటికీ, వ్యవసాయ రంగంలో ఈ ప్రాంతానికి అపారమైన అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎర్ర నేలలు ఉద్యానవన పంటలకు అత్యంత అనుకూలమని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. సరిపడా సాగునీరు అందితే రాయలసీమ రైతులు కోస్తాంధ్ర రైతులతో సమానంగా, కొన్ని సందర్భాల్లో అంతకంటే అధిక ఆదాయాన్ని సాధించే సామర్థ్యం కలిగి ఉన్నారు.అయితే, సాగునీటి కొరత రాయలసీమ రైతు జీవితాన్ని దశాబ్దాలుగా వెంటాడుతోంది. కృష్ణా జలాల ఆధారంగా చేపట్టిన పలు నీటిపారుదల ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో వేలాది ఎకరాలకు సాగునీరు అందడం లేదు. వర్షాభావం, తగ్గుతున్న భూగర్భ జలాలు, విఫలమవుతున్న బోరు బావులు రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చుతున్నాయి.

ఈ పరిస్థితుల్లో వ్యవసాయ భూములను దీర్ఘకాలిక కౌలుకు తీసుకుని సోలార్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే ప్రతిపాదనలు రైతుల్లో ఆందోళనకు దారితీస్తున్నాయి. 20 నుంచి 30 సంవత్సరాల వరకు కుదిరే ఒప్పందాలు భవిష్యత్తులో రైతుల భూహక్కులు, ఆదాయం, జీవనాధారంపై ఎలాంటి ప్రభావం చూపుతాయనే అంశంపై సమగ్ర అవగాహన అవసరమని వ్యవసాయ వర్గాలు సూచిస్తున్నాయి. గతంలో కొన్ని ప్రాంతాల్లో దీర్ఘకాలిక కౌలు ఒప్పందాలకు సంబంధించిన వివాదాలు తలెత్తిన సందర్భాలు ఉన్నాయని రైతు సంఘాల నాయకులు గుర్తు చేస్తున్నారు. ఒప్పందాలపై పూర్తి అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని వారు హెచ్చరిస్తున్నారు. అభివృద్ధి, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు అవసరమే అయినప్పటికీ, సాగుకు అనువైన సారవంతమైన భూముల కంటే ప్రభుత్వ ఆధీనంలోని బంజరు భూములు, సాగుకు అనుకూలం కాని ప్రాంతాల్లో ఇటువంటి ప్రాజెక్టులను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల వ్యవసాయ భూములు పరిరక్షించబడటంతో పాటు విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం కూడా నెరవేరుతుందని చెబుతున్నారు. రాయలసీమ రైతు సంక్షేమానికి శాశ్వత పరిష్కారం కొత్త కౌలు విధానాలు కాదని, పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమేనని రైతు సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. సాగునీరు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో మామిడి, దానిమ్మ, బత్తాయి, జామ వంటి ఉద్యానవన పంటల సాగు విస్తరించి రైతుల ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.రైతులు తమ భూములకు సంబంధించిన ఏ ఒప్పందమైనా చేసుకునే ముందు న్యాయ, ఆర్థిక, సాంకేతిక అంశాలను పూర్తిగా పరిశీలించి నిర్ణయం తీసుకోవడం అవసరం. అదే సమయంలో ప్రభుత్వం కూడా రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి, భూగర్భ జలాల సంరక్షణ, రైతుల భూహక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# "ఊపిరిని చదవడం నేర్చుకుంటే... విజయం మీదే!"

-- నార్పల బాలికల పాఠశాలలో పతంజలి యోగ
....సమితి జిల్లా అధ్యక్షుడు రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు ప్రేరణాత్మక సందేశం.





**నార్పల ఆగస్టు 25 సీమ వార్త సాయంత్రం.** "6 బ్రహ్మ పదార్థాల పరిరక్షణే మానవ మనుగడకు శ్రీరామరక్ష!"అనంతపురం జిల్లా నార్పల.నార్పల బాలికల పాఠశాలలో 'బ్రహ్మ విద్య'పై డాక్టర్ భాస్కర్ నాయుడు స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నగేష్, పీడీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ప్రత్యేక ప్రేరణా తరగతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పర్యావరణ వేత్త, రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘ శ్వాసతో పెంపు: రోజూ 45 నిమిషాల దీర్ఘ శ్వాస చేయడం ద్వారా మెదడుకు ఆక్సిజన్ అంది జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అలాగే మనస్సు ప్రశాంతంగా ఉండి ఆత్మవిశ్వాసం, భావోద్వేగ సమతుల్యత లభిస్తాయి. ఆకట్టుకునే ఆరు బ్రహ్మ పదార్థాలు: మానవ మనుగడకు ప్రకృతి ప్రసాదించే ఫుడ్ ఆక్సిజన్ వాటర్ ఎకో సిస్టం సాయిల్ కన్జర్వేషన్ టెంపరేచర్ బాలన్స్ లను అందించే బ్రహ్మ పదార్థాలను పరబ్రహ్మ స్వరూపాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.లక్ష్య సాధనకు రెండు శ్రద్ధలు: విద్యార్థినులు చదువుపై శ్రద్ధ (మొబైల్ దూరంగా ఉండటం, ఉదయాన్నే లేవడం) మరియు ప్రాణాయామంపై శ్రద్ధ కలిగి ఉంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని స్పష్టం చేశారు. కార్యక్రమం ముగింపులో "ప్రకృతిని, దేశాన్ని కాపాడతాం" అని విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## దుర్గంకు ఎనర్జీ "సుజ్లాన్"..!!

-మొదటిపేజీ తరువాయి

అనంతరం సుజ్లాన్ 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులకు శంకుస్థాపనతో పాటు సుజ్లాన్ ఎస్144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను మంత్రి ప్రారంభించారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఏవీని మంత్రి వీక్షించారు. అంతకుముందు బళ్లారి సమీపంలోని హలకుంది గ్రామంలో సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డును మంత్రి సందర్శించారు. సుజ్లాన్ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విండ్ టర్బైన్ పై సంతకం చేశారు. సుజ్లాన్ సంస్థ ప్రస్తుతం 1,700కు పైగా మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో ఏపీలో అతిపెద్ద విండ్ భాగస్వామిగా అవతరించింది. 2030 నాటికి 5వేల మెగావాట్ల అదనపు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల స్థాపన లక్ష్యంగా సుజ్లాన్ సంస్థ ప్రణాళికలు రూపొందించి, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది..ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జీ.లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, సుజ్లాన్ గ్రూప్ కో ఫౌండర్, వైస్ ఛైర్మన్ గిరీష్ తంతి, సీఈవో అజయ్ కపూర్, అడ్వైజర్ వీబీ రావు, టాటా పవర్ ఎండీ, సీఈవో సంజయ్ బంగా, సుజ్లాన్ గ్రూప్ డైరెక్టర్ రంజిత్ సిన్హా అభయ్ సిన్హా పర్మార్, ఎన్ఆర్ఈడీసీఏపీ లిమిటెడ్ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.కమలాకర బాబు, టోరెంట్ పవర్ డైరెక్టర్ జిగీష్ మెహతా, వారీ ఎనర్జీస్ సీఎండీ హితేష్ దోషి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు.

## 'స్థానికం'లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు ఖాయం..!!

-మొదటిపేజీ తరువాయి

కొగిర గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, పెనుకొండ నియోజక వర్గంలో 85 శాతం మేర ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తంచేస్తున్నారని, తమ నాయకులకు, కార్యకర్తలకు ఘన స్వాగతం పలుకుతున్నారని ఆమె ఆనందం వ్యక్తంచేశారు.

**బీసీల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదు**

నా బీసీలంటూ అధికారంలోకి వచ్చిన జగన్ బడుగు, బలహీన వర్గాల వారిని తన అయిదేళ్ల పాలనలో అణగదొక్కారని మంత్రి సవిత మండిపడ్డారు. సంక్షేమం, స్వయం ఉపాధి పథకాలు నిలిపేసి ఆర్థికంగా నిలదొక్కుకోకుండా అడ్డుకున్నారన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించి, బీసీలను రాజకీయంగా దెబ్బతీశారన్నారు. దీనివల్ల బీసీలు 16,800 పదవులకు దూరమయ్యాయని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. బీసీ బిడ్డలు చదువుకోవడం ఇష్టం లేక బీసీ హాస్టళ్లను, గురుకులాలను గాలికొదిలేశారన్నారు. ఇదేంటని ప్రశ్నించిన బీసీ నాయకులను అక్రమ కేసులు బనాయించి, జైల్లో నిర్బంధించారన్నారు. చివరికి బీసీలకు రక్షణ లేకుండా చేశారన్నారు. బీసీ బిడ్డపై పెట్రోల్ పోసి తగులబెట్టారన్నారు. వైసీపీ హయాంలో బీసీల జీవితం నరకప్రాయం మారిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తుండడంతో, బీసీలపై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. బీసీల గురించి మాట్లాడే అర్హత జగన్ లేదని మంత్రిసవిత స్పష్టం చేశారు.

**జగన్ అవినీతికి బీసీలు బలి**

జగన్ అవినీతి, అక్రమార్జనకు వైసీపీకి చెందిన బీసీ నాయకులు బలైపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. బీసీ నాయకులకు పదవులు ఆశ చూపి, వారిని అక్రమ మద్యం తయారీ, మద్యం రవాణా, ఇసుక అక్రమ తవ్వకాలు ఇలాంటి కేసులు వారిని పావులుగా చేశారన్నారు. జగన్ ధన దాహానికి ఆయా కేసుల్లో బీసీలు ఇరుక్కోవడం బాధాకరమని మంత్రి సవిత అన్నారు. బీసీల మేలు కోరే సీఎం చంద్రబాబునాయుడు వారి రక్షణ కోసం బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు.

**34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం...**

స్థానిక సంస్థల్లో బీసీలకు మొట్టమొదటి సారిగా అన్న ఎన్టీఆర్ 27 శాతం మేర రిజర్వేషన్లు కల్పించారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారన్నారు. 2013లో జరిగిన ఎన్నికల్లో ఆ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయన్నారు. 2021లో బీసీ రిజర్వేషన్లను జగన్ 24 శాతానికి కుదించారన్నారు. దీనివల్ల బీసీలకు 16,800 పదవులకు దూరమయ్యారన్నారు. బీసీల సంక్షేమం కోరే సీఎం చంద్రబాబునాయుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని నిర్ణయించారన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామన్నారు. అంతకుముందు కొగిర గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన టీడీపీ కార్యకర్త ఆంజనేయుల కుటుంబానికి మంత్రి సవిత పరామర్శించారు. రూ.5 లక్షల జీవిత బీమా చెక్ ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. టీడీపీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమమే మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. ఆయన ముందు చూపుతో అమలుచేసిన రూ.5 లక్షల జీవిత బీమా కష్టకాలంలో ఉన్న బాధిత కుటుంబాలకు ఆసరాగా ఉంటోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసురు ముందు ప్రాణం తీసిందా.

లిక్కర్ మానేద్దామని అడవి పసురు తాగితే ఆయువు ఆవిరి.
అనుమానాస్పద స్థితిలో కర్ణాటక వాసి మృతి.



**గోరంట్ల ఆగస్టు 25 సీమ వార్త సాయంత్రం.** పసురు ముందు తాగిన దాదాపు గంట ఎవరిలోనే నిండు ప్రాణాలు బలహీన సంఘటన పలు అనుమానాలకు దారితీస్తోంది, మద్యం అలవాటును మానుకుందామని అందుకోసం ఓ అటవీ ప్రాంత గ్రామంలో పసురు ముందు తెలిసి కర్ణాటక ప్రాంతం నుంచి వచ్చి పసురు ముందు తాగిన కొద్దిసేపట్లోనే ఆ వ్యక్తి మృతి చెందిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనలో కర్ణాటక రాష్ట్రంలోని పేరేసంద్ర ప్రాంతంలో ని బాజేపల్లి గ్రామానికి చెందిన సతీష్ (40 ) మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకెళితే మృతునితోపాటు మృతిని స్వగ్రామ సమీప ప్రాంతాలకు చెందిన తిప్పన రామిరెడ్డి మంజు అనే వ్యక్తులు మృతునితో కలిసి బాగేపల్లి కూరగాయల మార్కెట్లో వ్యాపారం ముగించుకొని మంగళవారం ఉదయం గోరంట్ల మండలంలోని అడవి గంగిరెడ్డిపల్లి ప్రాంతానికి వచ్చి ఓ గ్రామంలో ఓ వ్యక్తి ద్వారా మద్యం మానేసేందుకు మృతునితోపాటు మరో ముగ్గురు కలిసి అందరూ పసురుమందు తాగి అక్కడ నుంచి ఆటోలో గోరంట్లవైపు బయలుదేరారు. అయితే అక్కడి నుంచి ఆటోలో బయలుదేరిన దాదాపు 5 కిలోమీటర్ల దూరం రాగానే మృతుడు సతీష్ ఒక్కసారిగా స్పృహ లేకుండా పడిపోయాడని చూస్తే చనిపోయాడని మాకు ఇంతే తెలుసని వెంట ఉన్నవాళ్లు సూచిస్తున్నారు. మృతున్ని హుటాహుటిన గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అతను ఇప్పటికే చనిపోయి ఉన్నాడని డాక్టర్లు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న గోరంట్ల సీఐ బోయ శేఖర్, ఎస్ఐ రాము, ఎస్సై నిర్మల తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని వివరాలను నమోదు చేసుకున్నారు. మృతుడు సతీష్ మరణం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల దర్యాప్తులో అతని మరణాన్ని గల వాస్తవ విషయాలు తెలియాల్సి ఉంది.

## హాస్టల్లో విద్యార్థి మృతి పట్ల బాధ్యత వహిస్తూ....

# నారా లోకేష్ రాజీనామా చేయాలి

....నారా లోకేష్ కు విద్యాశాఖ పై సరైన అవగాహన లేకపోవడం సిగ్గుచేటు.

....ఈ రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం.

....మృతి చెందిన విద్యార్థి హర్షవర్ధన్ కుటుంబానికి కోటి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

....వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు డిమాండ్.



**మడకశిర ఆగస్టు 25 సీమ వార్త సాయంకాలం.** అనంతపురం జిల్లా శెట్టూరు మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ నందు విద్యార్థి హర్షవర్ధన్ గోడకూలి మృతి చెందడం చాలా బాధాకరం. దాదాపు పది పదిహేను మరుగుదొడ్లు ఉండి కూడా అందులో కూర్చోవడానికి అవకాశం లేదని హాస్టల్ వార్డెన్ అక్కడ పనిచేస్తున్నటువంటి వర్కర్లు అందరూ కూడా అడ్డు చెప్పడంతో హర్షవర్ధన్ బహిర్భూమి కి బయటికి వెళ్లిన సమయంలో ఆ పక్కనే ఉన్న గోడ కూలి ఆ విద్యార్థి చనిపోవడం జరిగింది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా ప్రభుత్వ హాస్టల్ లు మరియు స్కూలు మరమ్మతులు చేపట్టడమే కాకుండా కొత్తగా భవనాలు మరియు మరుగుదొడ్ల నిర్మాణానికి అప్పట్లోనే నిధులు మంజూరు చేసి దాదాపు 80 శాతం పనులు గత ప్రభుత్వంలోనే పూర్తి చేసిందని గుర్తు చేశారు.ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వాటిని వినియోగంలోకి తీసుకురాకపోవడం ఒక దుర్మార్గమైన చర్యగా భావిస్తూ నారా లోకేష్ కి ఈ శాఖ పైన సరైన అవగాహన లేదు అనడానికి ఈరోజు శెట్టూరు ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థి విష్ణువర్ధన్ చనిపోవడమే నిదర్శనమని తెలియపరుస్తున్నాం. కాబట్టి విద్యాశాఖ మంత్రి వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం డిమాండ్ చేస్తున్నాం.

హాస్టల్లో జరిగిన ఘటన స్థలాన్ని సందర్శించి దీనిపైన వెంటనే ప్రభుత్వం స్పందించాలని జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్ పైన ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతులు భవనాలు నిర్మాణాలు పైన సమగ్ర విచారణ జరిపించి ఈ ఘటనకు సంబంధించిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలి వెంటనే హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి. అక్కడున్నటువంటి వర్కర్లు కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము అని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ధను తదితరులు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురు విద్యార్థులకు బంధ విముక్తి.

### పాలసముద్రం హై స్కూల్ టీం చొరవతో బడిబాట పట్టిన విద్యార్థులు.





**గోరంట్ల ఆగస్టు 25 సీమ వార్త సాయంత్రం.** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలసముద్రం లో మంగళవారం బెల్లాల చెరువుకు సంబంధించిన విద్యార్థులు అక్షిత, హర్ష వీణ, విగ్నేష్ లు గత కొద్ది రోజుల నుంచి పాఠశాలకు హాజరు కాలేదని, ఆర తీస్తే తండ్రికి మతిస్థిమితం లేక ఆ విద్యార్థుల ను పాఠశాలకు పంపించకుండా ఇంటిలోనే బంధించి గత నాలుగు రోజుల నుంచి బయటకు పంపకపోవటానికి గుర్తించినట్లు తెలిపారు.ఈ విషయం విద్యార్థినుల తాతనారప్ప పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామానుజులు కి విన్నవించడం జరిగింది. వెంటనే ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు బసెట్టి ప్రమద,రాధా రమణ, సునీత,ఈశ్వరప్ప మొదలగువారు బెల్లాల చెరువుకు వెళ్లి వారి తండ్రిని కలిసి పరిస్థితిని సమీక్షించడం జరిగింది తండ్రికి విద్యార్థినులకు స్వేచ్ఛ ఇవ్వాలని చదువుకోవడానికి అవకాశం కల్పించాలని ఈ విధంగా ఇంటిలో బంధించడం తగదని ప్రధానోపాధ్యాయుడు హెచ్చరించడం జరిగింది పిల్లలను పాఠశాలకు పంపనిచో పోలీసు వారికి ఫిర్యాదు చేసి తగు చర్య తీసుకోవడం జరుగుతుందని విద్యార్థుల తండ్రి అయిన నరసింహులును హెచ్చరించడం జరిగింది గ్రామస్తులను ఊరి పెద్దలను సమావేశపరచి విద్యార్థులకు ఏదైనా రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకోవడానికి అవకాశం కల్పించడం జరుగు తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా దానికి బాధ్యత తాను వహిస్తానని పిల్లలను చదువుకోవడానికి గ్రామస్తులుగా వారు సహకరించాలని కోరుకోవడం జరిగింది దీనికి గ్రామస్తులందరూ సహకరిస్తామని తమ సమ్మతిని తెలియజే యడం జరిగింది ఆఖరుగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులు విద్యార్థులు తండ్రిని హెచ్చరించి ఇకనుంచి క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని తెలియజేయడం జరిగింది దానికి తండ్రి నరసింహులు సమ్మతిని వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా గ్రామస్తులందరూ ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది అవసరమైతే విద్యార్థులను సమీప కస్తూరిబా పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

## మత్స్యకార కుటుంబాలకు...

## గుర్తింపు కార్డులు మంజూరు.

మంత్రి సవితమ్మ చేతుల మీదుగా పంపిణీ... కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు.





**పెనుగొండ ఆగస్టు 25 సీమ వార్త సాయంత్రం.** పరిగి మండలానికి చెందిన కొంతమంది మత్స్యకార కుటుంబాలకు సభ్యత్వ కార్డులు లేకపోవడంతో వారు ఎదుర్కొంటున్న సమస్యను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లారు.వారి సమస్యపై స్పందించిన మంత్రి సవితమ్మ గారు సంబంధిత అధికారులతో మాట్లాడి, అర్హులైన మత్స్యకార కుటుంబాలకు గుర్తింపు కార్డులు మంజూరు అయ్యేలా ప్రత్యేకంగా కృషి చేశారు.గుర్తింపు కార్డులు మంజూరు కావడంతో సంతోషం వ్యక్తం చేసిన మత్స్యకార కుటుంబాలు నేడు పెనుకొండ క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితమ్మ గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల సమస్యను పరిష్కరించి తమకు గుర్తింపు కల్పించిన మంత్రి సవితమ్మ గారికి, కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

## గంటలో దివ్యాంగుల కోరిక తీర్చిన సవితమ్మ.

ట్రై సైకిల్లు కావాలని అడిగిన గంటలోనే సమకూర్చిన మంత్రి సవితమ్మ.





**పెనుగొండ ఆగస్టు 25 సీమ వార్త సాయంత్రం.** పెనుకొండ మండలం వెంకటగిరిపాళ్యం గ్రామానికి చెందిన దివ్యాంగులు వడ్డే శ్రీరాములు, చాకలి ముత్యాలప్ప తమ కష్టాలను తెలియజేస్తూ ట్రైసైకిళ్లు కావాలని బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ ని కోరారు. వారి అభ్యర్థనపై మంత్రి సవితమ్మ వెంటనే స్పందించి, వారు కోరిన గంట వ్యవధిలోనే ఉచితంగా ట్రైసైకిళ్లను అందజేశారు. ట్రైసైకిళ్లు అందుకున్న సందర్భంగా వారి ముఖాల్లో కనిపించిన ఆనందం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని మంత్రి సవితమ్మ తెలిపారు.పేదలు, దివ్యాంగుల సంక్షేమం, వారి ఆత్మగౌరవం, సాధికారత కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.దివ్యాంగులు స్వావలంబనతో జీవించేలా వారికి అవసరమైన సహాయాన్ని అందించడం తమ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు.

## ఆల్ ఇండియా కరాటిలో...

## కర్ణాటకలో మెరిసిన గోరంట్ల స్టూడెంట్స్.

మూడు పథకాలు తగ్గించుకున్న గోరంట్ల బాయ్స్ హై స్కూల్ స్టూడెంట్ సూర్య తేజ.



**గోరంట్ల ఆగస్టు 25 సీమ వార్త. సాయంత్రం.** కర్ణాటక రాష్ట్రం గౌరీబీదనూర్ లో జరిగిన 8వ అల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ -2026 ను జపాన్ కరాటే షాటకన్ అకాడమీ నిర్వాహకులు శిహన్ శ్రీనాథ్ మాస్టర్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ పోటీలకు మన గోరంట్ల గోన్షిరో కరాటే అకాడమీ నిర్వహిస్తున్న రాజేష్ మాస్టర్ శిక్షణలో వివిధ స్కూల్స్ విద్యార్థులు ప్రతిభ చూపి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాదించారు. ఇందులో గోరంట్ల బాలుర ప్రభుత్వ హైస్కూల్ నందు ఏడవతరగతి చదువుతున్న వి. సూర్యతేజ్ కు కట , కుమితే , రిఫలే షూటింగ్ లో ప్రతిభ చూపి మూడు పథకాలు సాధించాడు. వాటికి సంబందించిన ప్రశంషా పత్రాలను హెడమాస్టర్ ఈశ్వర్ ప్రసాద్ చేతులమీదుగా అందు కోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ప్రశంషించారు. అలాగే రాజీవ్ కాలనీ ప్రభుత్వ పాఠశాల లో 5 వ తరగతి చదువుతున్న వి. యుదీస్టర్ కూడా ఈ పోటీలో మూడు పథకాలు సాధించి, వారి పాఠశాల హెడమాస్టర్ ఉషారాణి మేడం , టీచర్ నాగరాజు సార్ చేతుల మీదుగా ప్రశంషా పత్రాలు అందుకు న్నాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అభినందించారు.

## చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

## ఎదుట....రైతుల ఆందోళన



**చిలమత్తూరు ఆగస్టు 25 సీమ వార్త సాయంత్రం.** చిలమత్తూరు మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట చాగలేరు పంచాయతీకి చెందిన పలువురు రైతులు ఆందోళనకు దిగారు. తమ సొంత వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నప్పటికీ, గత రెండు వారాలుగా రిజిస్ట్రేషన్ చేయకుండా తిప్పుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ, స్పష్టమైన కారణం తెలియజే యకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు అధికారులు లొంగి సామాన్య రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నా రంటూ వారు ఆరోపిస్తూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.రైతుల ఆందోళన కారణంగా రిజిస్ట్రేషన్ సేవలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. అయితే ఆందోళన విషయం ముందుగానే తెలుసుకున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి బయటకు వెళ్లినట్లు రైతులు పేర్కొన్నారు."పత్రాలు సక్రమంగా ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్ ఎందుకు చేయడం లేదు? కారణం ఏమిటో స్పష్టంగా చెప్పాలి. సామాన్య రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పడం ఆపాలి" అంటూ రైతులు డిమాండ్ చేశారు.రైతుల ఆరోపణలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

## కేతగాని చెరువులో

## హెల్త్ క్యాంప్ కు అనూహ్య స్పందన



**సోమందేపల్లి ఆగస్టు 25 సీమ వార్త** మండలం కేంద్రంలోని కేతగాని చెరువు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద మండల బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్ ఆధ్వర్యంలో మంగళవా రం నిర్వహించిన హెల్త్ క్యాంప్ కు అనూహ్య స్పందన వచ్చింది. తిరుపతి లోని రమాదేవి మల్టీస్పెసియాలిటీ ఆసుపత్రి వైద్యాధికారులు చికిత్సలు నిర్వహించారు. కేతగని చెరువు, సుద్దగుంటపల్లి, నడింపల్లి, చాలకూరు నుంచి దాదాపు 120 మందికి మోకాళ్ళ నొప్పులు, యూరాలజి, గ్యాస్ట్రిక్ తదితర చికిత్సలు నిర్వహించగా 20 మందిని ఆపరేషన్ ల కొరకు ఆసుపత్రికి రెఫెర్ చేసి పంపినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టప్ప, గ్రామస్థులు తెలిపారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881